కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
శుక్రవారం 26, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# ఇనగుర్తి నుంచి అత్యున్నతి సభకు



వద్దిరాజు రాజ్యసభకు ఏడాది -కేసీఆర్ మదిలో స్థానం సంపాదించిన వద్దిరాజు

2 లో

## కేంద్రం సహకరించకున్నా..

# రాష్ట్రం బంగారు మయం

-రాజ్యసభ ఎంపీ వద్దిరాజు





**ఖమ్మం, మే, 25, కెరటం న్యూస్**

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇవ్వాల్సిన నిధుల విషయంలో సహకరించకపోయినా.. కేంద్రం నుంచి కొత్త ప్రాజెక్టులు మంజూరు చేయకపోయినా.. ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు మయం చేస్తున్నారని రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర అన్నారు. సొంత రాష్ట్రంలో.. సొంత నిధులతో అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్నారని తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లో జరిగిన దిశ కమిటీ సమావేశానికి ఎంపీ రవిచంద్ర హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగా పురోగతి సాధించడం వెనుక.. కేసీఆర్ దూర దృష్టి.. యువనేత కేటీఆర్ కృషి ఉన్నాయని చెప్పారు. ఇక్కడ పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రభుత్వం అనువైన వాతావరణం కల్పించడం వల్లే.. కొత్త.. కొత్త పరిశ్రమలు తెలంగాణ చుట్టూ ఏర్పాటవుతున్నాయని చెప్పారు. చిన్న, చిన్న కారణాలు చూపి.. వచ్చిన పరిశ్రమలను వెనక్కి పోయేలా చేసుకోవద్దని సూచించారు. ఆరోగ్య రంగంలో కూడా తెలంగాణ రాష్ట్రం అన్ని రాష్ట్రాల కంటే ముందు ఉందని అన్నారు. ప్రతి జిల్లా లో ఒక మెడికల్ కాలేజీ నెలకొల్పి.. ఆరోగ్య తెలంగాణకు అంకురార్పణ చేశారని గుర్తు చేశారు. లోక్ సభ ఎంపీ నామా నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు కందాళ ఉపేందర్ రెడ్డి, రాములు నాయక్, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, అదనపు కలెక్టర్లు మధుసూదన్, స్నేహలత, మున్సిపల్ కమిషనర్ ఆదర్శ్ సురభి తదితరులు పాల్గొన్నారు.





3 లో

# పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు

ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా

మధిర పట్టణ పరిధిలో మడుపల్లి గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

## అట్లాంటాలో అట్టహాసంగా ఎన్టీఆర్

# శతజయంతి ఉత్సవాలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ తాతా మధుసూధన్





2 లో

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

తెలుగు ప్రజల ఆరాధ్య నాయకుడు, విశ్వవిఖ్యాత నటసార్వభౌమ డాక్టర్ నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలు అమెరికా లోని అట్లాంటా మహా నగరంలో ఘనంగా నిర్వహించారు. తెలుగు ఎన్ ఆర్ ఐ లు మరియు అట్లాం టా ఎన్ టీ ఆర్ ఫ్యాన్స్ భారీగా పాల్గొన్న ఈ కార్యక్రమం లో వివిద సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం ఎమ్మెల్సీ తాతా మధుసూధన్, ఎన్ టీ ఆర్ మనుమరాలు నందమూరి సుహాసిని గౌతు శిరీష మరియు సినిమా ప్రొడ్యూసర్ వై వీఎస్ చౌదరి హాజరయ్యారు.







# ఇనగుర్తి నుంచి అత్యున్నతి సభకు

**వద్దిరాజు రాజ్యసభకు ఏడాది**

**-కేసీఆర్ మదిలో స్థానం సంపాదించిన వద్దిరాజు**

**-కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానని భరోసా**

**-బీసీల పక్షపాతిగా ముద్ర**

**-రాజ్యసభ తిరిగి ఇస్తారా?**

**ఎమ్మెల్యేగా పోటీచేయిస్తారా..?**

కెరటం న్యూస్ ప్రత్యేకం







వద్దిరాజు రవిచంద్ర... ప్రముఖ గ్రానైట్ వ్యాపారి... రాజకీయాలతో మక్కువ.. ప్రజలకు ఎదో చేయాలనే తపన.. ముందు కాంగ్రెస్ రాజకీయాలతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వద్దిరాజు బీఆర్‌యస్‌లో చేరారు. చేరిన కొద్దికాలంలోనే తన మంచితనంతో నమ్మకస్తుడైన వ్యక్తిగా మారిపోయాడు %గా%ఖమ్మం జిల్లా బీఆర్ యస్ లో ప్రముఖ నాయకుడిగా కేసీఆర్ ఆయన ప్రాధాన్యత ఇచ్చారు . కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా "రవి అంటే ఒకే సార్" అనడమే తప్ప మరో ఆలోచన లేకుండా ఎదురు సమాధానం చెప్పకుండా తనకు అప్పగించిన పనిని చేయడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. దీంతో కొద్దికాలంలోనే కేసీఆర్ ,కేటీఆర్ దృష్టిలో పడిన వద్దిరాజుకు గత ఏడాది రెండు సంవత్సరాల కాలానికి రాష్ట్రం నుంచి ఖాళీ అయిన రాజ్యసభకు ఎంపిక చేయడం ద్వారా మున్నూరు కాపు సామాజికవర్గానికి ఒక బీసీ నేతకు సముచిత స్థానం ఇచ్చినట్లు అయింది.

తనకు ఇచ్చిన రాజ్యసభ సీటును పార్టీ నిర్ణయాల మేరకు కేసీఆర్ కేటీఆర్ సూచనల మేరకు పదవికి వన్నెతెచ్చే విధంగా నడుచుకుంటూ శహభాష్ వద్దిరాజు అనిపించుకుంటున్నారు . జిల్లాలో ఉన్న పార్టీ నాయకులతో కలివిడిగా ఉంటూ తనకు సమయం చిక్కినప్పుడల్లా కార్యక్రమాల్లో పాల్గొం టున్నారు . ఖమ్మం నుంచి బీఆర్ యస్ అధినేత కేసీఆర్ ఒకే సమయంలో ఇద్దరికీ రాజ్యసభ ఇచ్చి జిల్లాకు సముచిత ఇచ్చి ప్రాధాన్యత కల్పించారు . జిల్లాలోని పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యమే కాకుండా తనకు పార్టీ అధినేత అప్పగించిన పనిలో నిరంతరం ఉంటూ తనకంటూ ప్రత్యేకతను సంతరిం చుకున్నారు .

ఎక్కడో ఇనగుర్తి అనే కుగ్రామంలో జన్మించిన వద్దిరాజు దేశంలో అత్యున్నత పెద్దల సభగా భావించే పార్లమెంట్ లోని రాజ్యసభ కు వెళ్లడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు . ఎంపీగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా పలువురు ఆయన హితులు , సన్నిహితులు , వివిధ వర్గాల ప్రముఖులు , జర్నలిస్టులు కలిసి అభినందనలు తెలుపుతున్నారు. నిత్యం చిరునవ్వుతో ఎంతటి కష్టం వచ్చిన వారినైనా పలకరించడం వారి సమస్యలు అడ్రస్ చేయడం సహాయం అందించడంలో మనసున్న మహారాజుగా ఆయనకు పేరుంది . అందుకే రెండేళ్లకే ఉన్న రాజ్యసభను సభ్యత్వాన్ని మరో ఆరేళ్లకోసం పొడిగించేందుకు కేసీఆర్ సంకేతాలు ఇచ్చారు . అంతే కాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయించడంద్వారా బీసీలకు ప్రాధాన్యంతోపాటు తన కోటరీలో నమ్మకస్తుడుగా ఉన్న వద్దిరాజు ను ప్రోత్సహించాలనే ఆలోచనతో కేసీఆర్ ఉన్నారని అంటున్నారు.



## అట్లాంటాలో అట్టహాసంగా ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తిచేసిన విశ్వ మానవుడు, బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన అపర అంబేడ్కర్ అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

శతజయంతి ఉత్సవ కార్యక్రమానికి మెట్రో అట్లాంటా నుండి వందలాది మంది ఎన్ టీ ఆర్ అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వేడుకల కోఆర్డినేటర్ శ్రీ సతీష్ ఉయ్యూరు, తానా ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్ శృంగవరపు, తానా బోర్డ్ సెక్రటరీ మురళి వెన్నం, తానా ఫౌండేషన్ చైర్మన్ గోగినేని శ్రీనివాస్, ఐఎఫ్ ఏ వ్యవస్థాపక అధ్యక్షులు సునీల్ శావలి, సాగర్ మలిశెట్టి, ముసునూరి సతీష్, వాసు నల్లా మరియు తామా మాజీ అధ్యక్షులు సంధ్య యల్లాప్రగడ, సురేష్ పెద్ది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, కెరటం న్యూస్**

ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు చేపడుతున్న పునర్నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. టీచింగ్ గది, ఫిజియాలజి ల్యాబ్, హేమటాలజీ ల్యాబ్, బయో కెమిస్ట్రీ, మ్యూజియం, లెక్చర్ హాల్, పరిపాలన కార్యాలయం తదితరాలను పరిశీలించారు. పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్, సానిటరి, డోర్ ల ఏర్పాటు పనులు చేయాల్సి వున్నదని అన్నారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 14న వైద్యానికి సంబంధించి కార్యక్రమం చేపట్టనున్నట్లు, ఆ లోగా లోపలి, బయటి పనులన్నీ పూర్తి చేసి, కళాశాలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలన్నారు. జూన్ 14 న వైద్య కళాశాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, విధులందు చేరిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పరిచయ కార్యక్రమం చేపట్టాలని, వైద్య కళాశాల ఏర్పాటు సంబరాలు చేయాలని కలెక్టర్ అన్నారు.

అంతకుముందు కలెక్టర్ ఎన్ఎస్పీ గెస్ట్ హౌజ్ వెనుక నిర్మాణంలో ఉన్న ఇఎల్ఎస్ఆర్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనులను రెండు షిఫ్టులుగా చేపట్టాలని, కూలీల సంఖ్య పెంచి త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 18 న మంచి నీళ్ళ దినోత్సవం చేపట్టనున్నట్లు, ఆ లోగా నగరంలో నిర్మాణంలో ఉన్న ఇఎల్ఎస్ఆర్, ఓహెచ్ఎస్ఆర్ ల పనులు పూర్తిచేసి, కమీషనింగ్ ప్రక్రియ చేపట్టి, ఉపయోగంలోకి తేవాలని అన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ డా. శ్రీనివాస్, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, మునిసిపల్ డిఇ నవీన్, ఎఇ హుస్సేన్, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



## దుర్గావిరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో..

# ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ముదిగొండ, కెరటం న్యూస్**

ముదిగొండ మండలం, ఎడవెల్లి గ్రామం లో గల సీఎస్ ఐ చర్చిలో గురువారం దుర్గా విరించి మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాస్టర్ ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దుర్గా విరించి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమని పేదలకు సేవలు చేసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని పేర్కొన్నారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె,డయాబెటిక్, సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య



శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి దాదాపు 200మంది ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు వారు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన అందరికీ ఉచితంగా పరీక్షలు, మందులు కూడా అందివ్వడం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భిక్షం వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్నవారికి ఆసుపత్రి వైద్యసిబ్బందికి, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# త్రివర్ణమయమైన జడ్చర్ల





**అడుగడుడునా కటౌట్లు**

**రహదారి పొడవునా బ్యానర్లు**

**ఎటు చూసినా ఫ్లెక్సీలు**

**మూడు కిలోమీటర్ల మేర కాంగ్రెస్ పతాక రెపరెపలు**

**జడ్చర్లను తాకిన పీపుల్స్ మార్చ్ సునామీ**

**జననాయకుడి భట్టి విక్రమార్క సభకు ముస్తాబైన పట్టణం**

పాదయాత్ర నుండి, కెరటం న్యూస్ ప్రతినిధి

సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సృష్టిస్తున్న ప్రభంజన సునామీ తాజాగా జడ్చర్ల పట్టణాన్ని తాకింది. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, పిప్పిరి నుంచి చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తాజాగా జడ్చర్లకు చేరింది. ఈ సందర్భంగా ఈ రోజు సాయంత్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో పీపుల్స్ మార్చ్ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కుగారు హాజరవుతున్నారు. కాంగ్రెస్ జెండా భుజానికెత్తుకుని రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర సందేశాన్ని గడపగడపకు చేరుస్తూ.. పీపుల్స్ మార్చ్ అంటూ.. ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వస్తున్న జన నాయకుడు భట్టి విక్రమార్కకు జడ్చర్ల పట్టణం అపూర్వ స్వాగతం పలికింది. అడుగడుగునా త్రివర్ణ పతాక శోభితమై.. కిలోమీటర్లకు కిలోమీటర్ల మేర కాంగ్రెస్.. జెండాల రెపరెపల మధ్య.. ఎటు చూసినా భారీ ఫ్లెక్సీలు, కటౌట్ లతో పట్టణం మొత్తం నిండిపోయింది.



## పోరాటాల ఫలితమే గిరిజన పోడు రైతులకు పట్టాలు

**పోడు రైతులపై పెట్టిన కేసులు రద్దు చేయాలి**

**సిపిఎం వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం**

ఏన్కూర్, కెరటం న్యూస్

దశాబ్దాలుగా పోడు భూములకు పట్టాలు కావాలని కమ్యూనిస్టులు, గిరిజన సంఘాల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇస్తుందని సిపిఎం వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం తెలిపారు, సిపిఎం ఏన్కూరు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంపీటీసీ సభ్యులు భూక్యా లక్ష్మానాయక్ అధ్యక్షతన జరిగినది సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఎం ఇతర వామపక్ష మరియు ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమం సమరశీల పోరాటాలు నిర్వహించిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పోడు భూములు సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాలిస్తామని భూములు సర్వే చేసి నేడు గిరిజనులకే పరిమితం చేయటం సరైనది కాదని, గిరిజనులతో పాటు పేదలైన గిరిజనేతరులు కూడా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు గార్ల ఒడ్డు సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, మండల పార్టీ నాయకులు ఏర్పుల రాములు ఇటికల లెనిన్, ఏన్కూర్ గ్రామ శాఖ కార్యదర్శి బుచ్చాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండ్ల చిన్న జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి




ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్

హైదరాబాదులో జరిగే డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశం లా సందర్భంగా డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం) జాతీయ సెమినార్ జరుగుతుందని ఈ సెమినార్ కి యువతీ యువకులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు పిలుపునిచ్చారు.

స్థానిక సారధి నగర్ లో జరిగిన డివైఎఫ్ఐ ఆఫీస్ బేరర్స్ సమావేశం త్రీ టౌన్ ఉపాధ్యక్షుడు యర్రా సాయికుమార్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ ఈ సెమినార్ కు డివైఎఫ్ఐ అఖిలభారత ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య , ఎమ్మెల్సీ ఎం నర్సిరెడ్డి పాల్గొంటున్నారని అన్నారు. ఈ సెమినారు హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు అదేవిధంగా దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన ఉద్యోగాల సమస్యల పైన ఉపాధి సమస్యలపై యువకులపై జరుగుతున్న దాడుల మీద మాదికా ద్రవ్యాలు ,డ్రగ్స్, గంజాయి, క్రికెట్ బెట్టింగ్, నేరాలు యువతలపై అత్యాచారాలు యాసిడ్ దాడులు, ఇప్పుడున్న పరిస్థితుల్లో యువత ఎలా తప్పుదోవ పడుతున్నారు యువతపై సినిమాల ప్రభావం ఏ విధంగా ఉందో ఈ సెమినార్లో వివరిస్తారని ఆయన తెలిపారు కావున ఖమ్మం జిల్లాలో ఉన్న యువత పెద్ద ఎత్తున పాల్గొని సెమినార్ జయప్రదం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ త్రీ టౌన్ ఉపాధ్యక్షులు యర్రా సాయికుమార్, నాయకులు కీత యశ్వంత్, ఏనుగుల చంద్రం, ప్రవీణ్ ,పాషా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

**వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు**

**ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా**

**మధిర పట్టణ పరిధిలో మడుపల్లి గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

మధిర, కెరటం న్యూస్

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు గురువారం నాడు మధిర పట్టన పరిధి లో మడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు కంటి వెలుగు శిబిరం లో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు ప్రజలెవరు కంటి సమస్యల తో బాధపడవద్దనే లక్ష్యం తో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు ఈ కంటి వెలుగు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## మధిర నియోజకవర్గ పరిధిలోని రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై దిశ సమావేశంలో చర్చించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



గురువారం నాడు ఖమ్మం లోని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ఖమ్మం నుండి ఎర్రుపాలెం వరుకు ఉన్న రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు అందులో భాగంగా రైల్వే గేట్ ల వద్ద నిర్మిస్తున్న అర్ యూ బీ ల నిర్మాణాల పనులు మరియు అప్రోచ్ రోడ్ల నిర్మాణం తో పాటుగా ముఖ్యంగా మధిర పట్టణ కేంద్రంలో అవసరమైన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం గురించి ఆయన ప్రత్యేకంగా చర్చించారు ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదంలో ఉందని ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతోందని అలానే వర్షకాల సమయంలో పూర్తి స్థాయిలో రాకపోకలు నిలిచిపోతున్నాయని దిశ కమిటీ సమావేశం లో ఎంపీ నామ నాగేశ్వరరావు గారి ద్వారా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు అందుకు స్పందించిన రైల్వే అధికారులు అతి త్వరలోనే మధిర పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# హాట్ హాట్ గా దిశ సమావేశం

**ప్రజాభిప్రాయం మేరకే మిర్యాలగూడ రైలు మార్గం**

**ఎంతో శ్రమించి అలైన్మెంట్ మార్పించా..**

**మళ్ళీ క్షేత్ర స్థాయిలో సర్వే**

**జాతీయ రహదారులపై సమీక్ష**

**మండల కేంద్రాల్లో 4 లైన్లుగా రోడ్లు వెడల్పు చేయాలి**

**దిశ సమీక్షా సమావేశంలో దిశ కమిటీ చైర్మన్, లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**




ఖమ్మం బ్యూరో, మే 25 , కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి కష్టం ...నష్టం లేకుండా సమూల మార్పులతో పాపటపల్లి – మిర్యాలగూడెం నూతన రైలు మార్గాన్ని అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో నిర్మించాలని దిశ కమిటీ చైర్మన్ అయిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైల్వే ఉన్నతాధికారులను కోరారు. జిల్లా అభివృద్ధి, సమన్వయం, పర్యవేక్షణ ( దిశ ) కమిటీ సమావేశం గురువారం ఎంపీ నామ నాగేశ్వరరావు అధ్యక్షతన వివిపాలెంలోని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తొలుత ప్రతిపాదించిన మిర్యాలగూడెం నూతన రైలు మార్గం అలైన్మెంట్ వల్ల తన పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి తదితర మండలాల్లోని 12 గ్రామ పంచాయతీలకు చెందిన సామాన్య ,సాధారణ గ్రామ ప్రజలు, సన్న, చిన్నకారు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ విషయమై 12 గ్రామాలకు చెందిన నాయకులు తనను కలసి, సమస్యను వివరించి, గ్రామ పంచాయతీ తీర్మానాలు అందజేయగా తాను కేంద్ర రైల్వే మంత్రికి, రైల్వే బోర్డు చైర్మన్ , మేనేజర్ కు ప్రత్యేకించి లేఖలు రాయడంతో పాటు రైల్వే మంత్రితో స్వయంగా మాట్లాడిన ఫలితంగా తొలుత ప్రతిపాదించిన అలైన్మెంట్ ను మార్చేందుకు అంగీకరించడం జరిగిందని తెలిపారు. మళ్ళీ సర్వే చేసి, వేరే ప్రదేశాల మీదుగా రైలు మార్గాన్ని ప్రతిపాదించారని, అయితే మళ్ళీ సర్వే చేసి, సామాన్య ప్రజలు, రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త రైలు మార్గాన్ని నిర్మించాలని రైల్వే మంత్రిని కోరినట్లు నామ వివరించారు. వీలుంటే ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా రైలు మార్గాన్ని నిర్మించే యోచన చేయాలని అన్నారు. పాత అలైన్మెంట్ మార్పు కోసం ఎంతో శ్రమించగా ఫలితం దక్కిందన్నారు. మళ్ళీ సర్వే చేసి, ప్రజలకు ఆమోదయోగ్యమైన రీతిలో రైలు మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలని దిశ సమావేశానికి వచ్చిన రైల్వే ఉన్నతాధికారి రామారావును కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి, మళ్ళీ సర్వే చేసి, ప్రజలకు అనుకూలమైన రీతిలోనే అలైన్ మెంట్ ఉండేలా చూస్తామని హామి ఇచ్చారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకుని, ప్రజాప్రాయం మేరకు ముందుకెళ్ళాలని నామ అన్నారు. రైల్వే అధికారులు దిశ కమిటీ సమావేశాలకు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు, రైల్వేలో ప్రోటోకాల్ ను సక్రమంగా పాటించడం లేదని, పనుల ప్రారంభం, ఇతర అంశాల గురించి సమాచారం ఉండడం లేదన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకుని,దిశ కమిటీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ధ్వంసలాపురం, సారధినగర్ ఆర్యూబీలీలు ఎంత వరకు వచ్చాయని నామ ప్రశ్నించారు. ఖమ్మంలోని సారధీనగర్ వద్ద నిర్మించిన ఆర్ యూబీ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉందని, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. తాను పలు చోట్ల ప్రతిపాదించిన అండర్ పాసులు, బ్రిడ్జీల సంగతేమైందని రైల్వే అధికారులను నిలదీశారు. రైల్వే క్రాసింగులు ఎంత వరకు వచ్చాయని అన్నారు. వచ్చే సమావేశం కల్లా సంబంధిత ఉ న్నతాధికారులు పూర్తి నివేదికలతో రావాలని అన్నారు. జాతీయ రహదారులపై కూడ ఈ సందర్భంగా హాట్ హాట్ గా చర్చ నడిచింది. ఈ విషయమై ఎంపీ నామ నాగేశ్వరరావు జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పురోగతి, ప్రగతిపై జాతీయ రహదారుల సంస్థ అధికారులను ప్రశ్నించారు. చాలా చోట్ల నిర్మాణాలు నత్తనడకన నడుస్తున్నాయని, పంపిన ప్రతిపాదనలు ఏమయ్యాయని, ఎన్ని మంజూరయ్యాయి? ఎన్ని పెండింగ్ ఉన్నాయి? వాటి పురోగతి ఏమిటీ అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారులు వెళ్లే మార్గాల్లోని మండల కేంద్రాల్లో నాలుగు లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు బ్లాక్ స్పాట్స్ను గుర్తించి, రక్షణ చర్యలు తీసుకోవాలని గతంలో ప్రతిపాదించడం జరిగిందని, తాను పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని నామ అధికారులను కోరారు. కొణిజర్ల, వైరా, తల్లాడ, సత్తుపల్లి, తదితర మండల కేంద్రాల్లో నాలుగు లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు కేంద్ర మంత్రులకు, ఉన్నతాధికారులకు ప్రతిపాదించగా, మంజూరుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. అంతేకాకుండా కొత్తగా జిల్లాలో కొత్త రహదారుల కోసం రూ. 2114 కోట్లతో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఖమ్మం కురవి జాతీయ రహదారి (ఎన్హెచ్ 3652) అభివృద్ధికి ప్రత్యేక చొరవ వల రూ. 124. 80 కోట్లు మంంజూ రయ్యాయని చెప్పారు. ఈ మార్గంలో మండల కేంద్రాలు వంటి పలు చోట్ల నాలుగు లైన్లుగా రోడ్డు వెడల్పు చేయడం, సెంట్రల్ లైటింగ్ కు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పెద్దతండా జంక్షన్ నుంచి పల్లెగూడెం ఉన్న రోడ్డును నాలుగులైన్లుగా విస్తరించడంతో పాటు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. పల్లెగూడెం నుంచి ఎం. వెంకటాయపాలెం వరకు ఉన్న రోడ్డు విస్తరణకు, భద్రతా చర్యలకు అనుమతి మంజూరైందన్నారు. వెంకటగిరి క్రాస్ రోడ్డు నుంచి కోదాడ రోడ్డు వరకు, ఏదులాపురం జంక్షన్ నుంచి పెద్దతంగా జంక్షన్ వరకు ఉన్న రోడ్డును నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని నామ పేర్కొన్నారు. అంతేకాకుండా కల్లూరు, వేంసూరు మార్గంలో ఎగ్జిట్స్, ఎంట్రీల కోసం అనుమతి తీసుకురావడం జరిగిందని నామ గుర్తు చేశారు. జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర సమస్యలపై ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నామ వెల్లడించారు. విద్యుత్ శాఖ పనితీరు గురించి సమీక్షిస్తూ దేశంలోనే కాదు ప్రపంచంలోనే రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణా మాత్రమేనని అన్నారు. మన నాయకుడు కేసీఆర్ మెరుగైన ఆలోచన విధానం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులు, దిశ సభ్యులు లేవనెత్తిన స్థానిక సమస్యలపై క్షేత్ర స్థాయిలో విచారించి, చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఉచిత విద్యుత్, నాణ్యమైన రీతిలో నిరంతర విద్యుత్ను సరఫరా చేస్తూ దేశానికే దిక్సూచిగా మారామని అన్నారు. జరిగేషన్ విషయంలో కూడా తెలంగాణ అన్నింటా టాప్ గా ఉందన్నారు. మన నాయకుడు కేసీఆర్ అవిరళ కృషి,మెరుగైన ఇరిగేషన్ విధానాల వల్ల నేడు 2 కోట్ల ఎకరాల్లో పంటల సాగుకు చేరుకుని, దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అయిందన్నారు. పలువురు ఎస్ఆర్ఎస్పి కాలువల సమస్యపై లేవనెత్తిన ప్రశ్నలపై స్పందిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్ళి,వాస్తవాలు విచారించి, ఒకటి రెండు రోజుల్లో తనకు నివేదించాలని కోరారు. తిరుమలాయపాలెం ప్రజాప్రతినిధి లేవనెత్తిన సమస్యపై కూడా విచారించి, చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. పరిశ్రమలు గురించి మాట్లాడుతూ యువ నాయకుడు కేటీఆర్ అవిరళ శ్రమ వల్ల నేడు హైదరాబాద్ కు బడా పరిశ్రమలు వచ్చాయని, వస్తున్నాయని అన్నారు. పారిశ్రామికంగా నేడు తెలంగాణ ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. కేటీఆర్ లండన్, అమెరికా వంటి దేశాలకు వెళ్ళి చేసిన చర్చల ఫలితంగా హైదరాబాద్ కు భారీ పరిశ్రమలు వచ్చాయన్నారు. తెలంగాణ పారిశ్రామిక పాలసీ దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. ఈ విషయంలో నెంబర్ వన్ పొజిషన్లో ఉన్న తెలంగాణకు భారీ ఎత్తున పరిశ్రమలు తరలివస్తున్నాయని, ఫలితంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయని నామ తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమించి, పారిశ్రామికాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేసి,ప్రభుత్వానికి అండగా ఉండాలని నామ కోరారు. అతి త్వరలో ఖమ్మంలో సిఐఐఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ దేశంలోనే బ్రహ్మాండమైన వైద్య పాలసీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్రం సహకరించపోయిన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలు, ఆస్పత్రులు, కంటి వెలుగు కార్యక్రమాన్ని దేశానికి ఆదర్శంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణాను చూసి, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల్లో కంటి వెలుగు అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కేరళ ముఖ్యమంత్రి కూడా మన వద్ద వివరాలు తీసుకుని వెళ్ళారని నామ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపి నామ పిఎంజిఎస్, ఎంజిఎన్ఆర్జిఎస్, ఇరిగేషన్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం, హరితహారం, ముఖ్యమంత్రి గిరి వికాస పథకం, పిఎంకెఎస్, ఆసరా ఫించనుల పథకం, మహిళా పథకాలు, తదితర కేంద్ర పథకాల అమలు తీరు తెన్నులపై సమీక్షించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పాలేరు, వైరా ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్రెడ్డి, రాములు నాయక్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, సబ్ కలెక్టర్ మధుసూదన్, సబ్ కలెక్టర్ ( పరిపాలన ) స్నేహలత, ట్రైనీ కలెక్టర్ మాన్ సింగ్, పలు మండలాల ఎంపిపిలు, నామినేటెడ్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.










# ఇనగుర్తి నుంచి అత్యున్నతి సభకు

**వద్దిరాజు రాజ్యసభకు ఏడాది**

**-కేసీఆర్ మదిలో స్థానం సంపాదించిన వద్దిరాజు**

**-కష్టాల్లో ఉన్నవారికి నేనున్నానని భరోసా**

**-బీసీల పక్షపాతిగా ముద్ర**

**-రాజ్యసభ తిరిగి ఇస్తారా?**

**ఎమ్మెల్యేగా పోటీచేయిస్తారా..?**

కెరటం న్యూస్ ప్రత్యేకం

వద్దిరాజు రవిచంద్ర... ప్రముఖ గ్రానైట్ వ్యాపారి... రాజకీయాలతో మక్కువ.. ప్రజలకు ఏదో చేయాలనే తపన.. ముందు కాంగ్రెస్ రాజకీయాలతో తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన వద్దిరాజు బీఆర్యస్‌లో చేరారు. చేరిన కొద్దికాలంలోనే తన మంచితనంతో నమ్మకస్తుడైన వ్యక్తగా మారిపోయాడు %ౌా%ఖమ్మం జిల్లా బీఆర్ యస్ లో ప్రముఖ నాయకుడిగా కేసీఆర్ ఆయన ప్రాధాన్యత ఇచ్చారు . కేసీఆర్ నమ్మకాన్ని వమ్ము చేయకుండా "రవి అంటే ఒకే సార్" అనడమే తప్ప మరో ఆలోచన లేకుండా ఎదురు సమాధానం చెప్పకుండా తనకు అప్పగించిన పనిని చేయడంలో దిట్టగా పేరు తెచ్చుకున్నారు. దీంతో కొద్దికాలంలోనే కేసీఆర్ ,కేటీఆర్ దృష్టిలో పడిన వద్దిరాజుకు గత ఏడాది రెండు సంవత్సరాల కాలానికి రాష్ట్రం నుంచి ఖాళీ అయిన రాజ్యసభకు ఎంపిక చేయడం ద్వారా మున్నూరు కాపు సామాజికవర్గానికి ఒక బీసీ నేతకు సముచిత స్థానం ఇచ్చినట్లు అయింది.

తనకు ఇచ్చిన రాజ్యసభ సీటును పార్టీ నిర్ణయాల మేరకు కేసీఆర్ కేటీఆర్ సూచనల మేరకు పదవికి వన్నెతెచ్చే విధంగా నడుచుకుంటూ శహభాష్ వద్దిరాజు అనిపించుకుంటున్నారు . జిల్లాలో ఉన్న పార్టీ నాయకులతో కలివిడిగా ఉంటూ తనకు సమయం చిక్కినప్పుడల్లా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు . ఖమ్మం నుంచి బీఆర్ యస్ అధినేత కేసీఆర్ ఒకే సమయంలో ఇద్దరికీ రాజ్యసభ ఇచ్చి జిల్లాకు సముచిత ఇచ్చి ప్రాధాన్యత కల్పించారు . జిల్లాలోని పార్టీని బలోపేతం చేయాలనే లక్ష్యమే కాకుండా తనకు పార్టీ అధినేత అప్పగించిన పనిలో నిరంతరం ఉంటూ తనకంటూ





ప్రత్యేకతను సంతరిం చుకున్నారు .

ఎక్కడో ఇనగుర్తి అనే కుగ్రామంలో జన్మించిన వద్దిరాజు దేశంలో అత్యున్నత పెద్దల సభగా భావించే పార్లమెంట్ లోని రాజ్యసభ కు వెళ్లడం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేస్తున్నారు . ఎంపీగా ఏడాది పూర్తీ చేసుకున్న సందర్భంగా పలువురు ఆయన హితులు , సన్నిహితులు , వివిధ వర్గాల ప్రముఖులు , జర్నలిస్టులు కలిసి అభినందనలు తెలుపుతున్నారు. నిత్యం





చిరునవ్వుతో ఎంతటి కష్టం వచ్చిన వారినైనా పలకరించడం వారి సమస్యలు అడ్రస్ చేయడం సహాయం అందించడంలో మనసున్న మహారాజుగా ఆయనకు పేరుంది . అందుకే రెండేళ్లకే ఉన్న రాజ్యసభను సభ్యత్వాన్ని మరో ఆరేళ్లకోసం పొడిగించేందుకు కేసీఆర్ సంకేతాలు ఇచ్చారు . అంతే కాకుండా వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేయించడంద్వారా బీసీలకు ప్రాధాన్యంతోపాటు తన కోటరీలో నమ్మకస్తుడుగా ఉన్న వద్దిరాజు ను ప్రోత్సహించాలనే ఆలోచనతో కేసీఆర్ ఉన్నారని అంటున్నారు.



## అట్లాంటాలో అట్టహాసంగా ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు

(మొదటిపేజీ తరువాయి..)

ముఖ్య అతిథులు ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ మాట్లాడుతూ తెలుగు జాతి ఖ్యాతిని ఖండాంతరాలకు వ్యాప్తిచేసిన విశ్వ మానవుడు, బడుగు బలహీనవర్గాలకు రాజ్యాధికారం కల్పించిన అపర అంబేడ్కర్ అన్న నందమూరి తారక రామారావు స్ఫూర్తితో ప్రతి ఒక్కరు సమాజసేవకు అంకితం కావాలని పిలుపునిచ్చారు.

శతజయంతి ఉత్సవ కార్యక్రమానికి మెట్రో అట్లాంటా నుండి వందలాది మంది ఎన్ టీ ఆర్ అభిమానులు పాల్గొన్నారు. కార్యక్రమంలో వేడుకల కోఆర్డినేటర్ శ్రీ సతీష్ ఉయ్యూరు, తానా ప్రెసిడెంట్ ఎలక్ట్ నిరంజన్ శృంగవరపు, తానా బోర్డ్ సెక్రటరీ మురళి వెన్నం, తానా ఫౌండేషన్ చైర్మన్ గోగినేని శ్రీనివాస్, ఐఎఫ్ ఏ వ్యవస్థాపక అధ్యక్షులు సునీల్ శావలి, సాగర్ మలిశెట్టి, ముసునూరి సతీష్, వాసు నల్లా మరియు తామా మాజీ అధ్యక్షులు సంధ్య యల్లాప్రగడ, సురేష్ పెద్ది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

**కలెక్టర్ వి.పి. గౌతమ్**



**ఖమ్మం, కెరటం న్యూస్**

ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. కలెక్టర్ పాత కలెక్టరేట్ లో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు చేపడుతున్న పునర్నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. టీచింగ్ గది, ఫిజియాలజి ల్యాబ్, హేమటాలజీ ల్యాబ్, బయో కెమిస్ట్రీ, మ్యూజియం, లెక్చర్ హాల్, పరిపాలన కార్యాలయం తదితరాలను పరిశీలించారు. పనుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు. ఎలక్ట్రికల్, సానిటరి, డోర్ ల ఏర్పాటు పనులు చేయాల్సి వున్నదని అన్నారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 14న వైద్యానికి సంబంధించి కార్యక్రమం చేపట్టనున్నట్లు, ఆ లోగా లోపలి, బయటి పనులన్నీ పూర్తి చేసి, కళాశాలను అన్ని విధాలుగా సిద్ధం చేయాలన్నారు. జూన్ 14 న వైద్య కళాశాలను విద్యుత్ దీపాలతో అలంకరించి, విధులందు చేరిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, ప్రొఫెసర్ల పరిచయ కార్యక్రమం చేపట్టాలని, వైద్య కళాశాల ఏర్పాటు సంబరాలు చేయాలని కలెక్టర్ అన్నారు.

అంతకుముందు కలెక్టర్ ఎన్ఎస్పీ గెస్ట్ హౌజ్ వెనుక నిర్మాణంలో ఉన్న ఇఎల్ఎస్ఆర్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేశారు. పనులను రెండు షిఫ్టులుగా చేపట్టాలని, కూలీల సంఖ్య పెంచి త్వరితగతిన పూర్తికి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్ర దశాబ్ది అవతరణ దినోత్సవాలను పురస్కరించుకుని జూన్ 18 న మంచి నీళ్ళ దినోత్సవం చేపట్టనున్నట్లు, ఆ లోగా నగరంలో నిర్మాణంలో ఉన్న ఇఎల్ఎస్ఆర్, ఓహెచ్ఎస్ఆర్ ల పనులు పూర్తిచేసి, కమీషనింగ్ ప్రక్రియ చేపట్టి, ఉపయోగంలోకి తేవాలని అన్నారు.

కలెక్టర్ తనిఖీ సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ మయాంక్ సింగ్, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. వెంకటేశ్వర్లు, ఆర్ఎంఓ డా. శ్రీనివాస్, టీఎస్ఎంఐడిసి ఇఇ ఉమామహేశ్వరరావు, డిఇ శ్రీనివాస్, మునిసిపల్ డిఇ నవీన్, ఎఇ హుస్సేన్, వైద్యాధికారులు తదితరులు ఉన్నారు.



### దుర్గావిరించి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో..

# ఉచిత వైద్య శిబిరానికి అపూర్వ స్పందన

**ముదిగొండ, కెరటం న్యూస్**

ముదిగొండ మండలం, ఎడవెల్లి గ్రామం లో గల సీఎస్ ఐ చర్చిలో గురువారం దుర్గా విరించి మల్టీ స్పెషలిటీ ఆసుపత్రి వారి సౌజన్యంతో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ వైద్య శిబిరాన్ని సర్పంచ్ వెంకటేశ్వర్లు, పాస్టర్ ప్రసాద్ సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, దుర్గా విరించి హాస్పిటల్ ఆధ్వర్యంలో ఈ ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించడం హర్షనీయమని పేదలకు సేవలు చేసే ఇలాంటి కార్యక్రమాలు మరిన్నినిర్వహించాలని పేర్కొన్నారు. హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందన్నారు. ఈ వైద్య శిబిరంలో గుండె,డయాబేటిక్, సంబంధించి వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఉచిత మెగా వైద్య



శిబిరంలో రక్త పరీక్షలతో పాటు ఈసీజీ కూడా తీశారు. మండల వ్యాప్తంగా వివిధ గ్రామాల నుంచి దాదాపు 200మంది ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్నట్లు వారు తెలిపారు. వైద్య శిబిరానికి వచ్చిన అందరికీ ఉచితంగా పరీక్షలు, మందులు కూడా అందివ్వడం కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ భిక్షం వైద్య సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వైద్య శిబిరంలో పాల్గొన్నవారికి ఆసుపత్రి వైద్యసిబ్బందికి, గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# త్రివర్ణమయమైన జడ్చర్ల

**అడుగడుగునా కటౌట్లు**

**రహదారి పొడవునా బ్యానర్లు**

**ఎటు చూసినా ఫ్లెక్సీలు**

**మూడు కిలోమీటర్ల మేర కాంగ్రెస్ పతాక రెపరెపలు**

**జడ్చర్లను తాకిన పీపుల్స్ మార్చ్ సునామీ**

**జననాయకుడి భట్టి విక్రమార్క సభకు ముస్తాబైన పట్టణం**

పాదయాత్ర నుండి, కెరటం న్యూస్ ప్రతినిధి





సీఎల్పీ నేత భట్టి విక్రమార్క నిర్వహిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర సృష్టిస్తున్న ప్రభంజన సునామీ తాజాగా జడ్చర్ల పట్టణాన్ని తాకింది. ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం, పిప్పిరి నుంచి చేస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్ర తాజాగా జడ్చర్లకు చేరింది. ఈ సందర్భంగా ఈ రోజు సాయంత్రం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీ గ్రౌండ్ లో పీపుల్స్ మార్చ్ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు ముఖ్య అతిథిగా హిమాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి సుఖ్వీందర్ సింగ్ సుక్కుగారు హాజరవుతున్నారు. కాంగ్రెస్ జెండా భుజానికెత్తుకుని రాహుల్ గాంధీ గారి భారత్ జోడో యాత్ర సందేశాన్ని గడపగడపకు చేరుస్తూ.. పీపుల్స్ మార్చ్ అంటూ.. ప్రజల కష్టాలను తెలుసుకుంటూ వస్తున్న జన నాయకుడు భట్టి విక్రమార్కకు జడ్చర్ల పట్టణం అపూర్వ స్వాగతం పలికింది. అడుగడుగునా త్రివర్ణ పతాక శోభితమై.. కిలోమీటర్లకు కిలోమీటర్ల మేర కాంగ్రెస్.. జెండాల రెపరెపల మధ్య.. ఎటు చూసినా భారీ ఫ్లెక్సీలు, కటౌట్ లతో పట్టణం మొత్తం నిండిపోయింది.



# పోరాటాల ఫలితమే గిరిజన పోడు రైతులకు పట్టాలు

**పోడు రైతులపై పెట్టిన కేసులు రద్దు చేయాలి**

**సిపిఎం వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం**

ఏన్కూర్, కెరటం న్యూస్

దశాబ్దాలుగా పోడు భూములకు పట్టాలు కావాలని కమ్యూనిస్టులు, గిరిజన సంఘాల పోరాట ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పోడు భూములు సాగు చేస్తున్న గిరిజనులకు హక్కు పత్రాలు ఇస్తుందని సిపిఎం వైరా నియోజకవర్గ ఇన్చార్జి భూక్యా వీరభద్రం తెలిపారు, సిపిఎం ఏన్కూరు మండలం ముఖ్య కార్యకర్తల సమావేశం ఎంపీటీసీ సభ్యులు భూక్యా లక్ష్మానాయక్ అధ్యక్షతన జరిగినది సమావేశాన్ని ముఖ్యఅతిథిగా హాజరైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ సిపిఎం ఇతర వామపక్ష మరియు ప్రతిపక్ష పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఉద్యమం సమరశీల పోరాటాలు నిర్వహించిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దిగివచ్చి పోడు భూములు సాగు చేస్తున్న రైతులందరికీ పట్టాలిస్తామని భూములు సర్వే చేసి నేడు గిరిజనులకే పరిమితం చేయటం సరైనది కాదని, గిరిజనులతో పాటు పేదలైన గిరిజనేతరులు కూడా హక్కులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి దొంతబోయిన నాగేశ్వరరావు గార్ల ఒడ్డు సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల తిరుమలరావు, మండల పార్టీ నాయకులు ఏర్పుల రాములు ఇటికల లెనిన్, ఏన్కూర్ గ్రామ శాఖ కార్యదర్శి బుచ్చాల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ బండ్ల చిన్న జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

# డివైఎఫ్ఐ జాతీయ సెమినార్‌ను జయప్రదం చేయండి




ఖమ్మం త్రీ టౌన్, కెరటం న్యూస్

హైదరాబాదులో జరిగే డివైఎఫ్ఐ కేంద్ర కమిటీ సమావేశం లా సందర్భంగా డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నేడు (శుక్రవారం) జాతీయ సెమినార్ జరుగుతుందని ఈ సెమినార్ కి యువతీ యువకులు మేధావులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షుడు శీలం వీరబాబు పిలుపునిచ్చారు.

స్థానిక సారథి నగర్ లో జరిగిన డివైఎఫ్ఐ ఆఫీస్ బేరర్స్ సమావేశం త్రీ టౌన్ ఉపాధ్యక్షుడు యర్రా సాయికుమార్ అధ్యక్షతన జరిగింది, ఈ సమావేశానికి డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు హాజరై మాట్లాడుతూ ఈ సెమినార్ కు డివైఎఫ్ఐ అఖిలభారత ప్రధాన కార్యదర్శి హిమఘ్నరాజ్ భట్టాచార్య , ఎమ్మెల్సీ ఎం నర్సిరెడ్డి పాల్గొంటున్నారని అన్నారు. ఈ సెమినారు హైదరాబాదులో సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని తెలిపారు అదేవిధంగా దేశంలో యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన ఉద్యోగాల సమస్యల పైన ఉపాధి సమస్యలపై యువకులపై జరుగుతున్న దాడుల మీద మాదికా ద్రవ్యాలు ,డ్రగ్స్, గంజాయి, క్రికెట్ బెట్టింగ్, నేరాలు యువతలపై అత్యాచారాలు యాసిడ్ దాడులు, ఇప్పుడున్న పరిస్థితుల్లో యువత ఎలా తప్పుదోవ పడుతున్నారు యువతపై సినిమాల ప్రభావం ఏ విధంగా ఉందో ఈ సెమినార్లో వివరిస్తారని ఆయన తెలిపారు కావున ఖమ్మం జిల్లాలో ఉన్న యువత పెద్ద ఎత్తున పాల్గొని సెమినార్ జయప్రదం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

ఈ సమావేశంలో డివైఎఫ్ఐ త్రీ టౌన్ ఉపాధ్యక్షులు యర్రా సాయికుమార్, నాయకులు కీత యశ్వంత్, ఏనుగుల చంద్రం, ప్రవీణ్ ,పాషా, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు

**వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు**

**ముఖ్యమంత్రి కేసీఆర్ ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా**

**మధిర పట్టణ పరిధిలో మడుపల్లి గ్రామం లో రెండవ విడత కంటి వెలుగు ప్రారంభోత్సవం లో జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు**

మధిర, కెరటం న్యూస్

పేదల కళ్ళల్లో ఆనందం నింపడం కోసమే కంటి వెలుగు పథకం ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్నట్లు జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు పేర్కొన్నారు గురువారం నాడు మధిర పట్టన పరిధి లో మడుపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన రెండవ విడత కంటి వెలుగు పథకాన్ని ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాలకు అండగా నిలవాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు అమలు చేస్తున్నట్లు తెలిపారు కంటి వెలుగు శిబిరం లో వైద్యులు అందుబాటులో ఉండి పరీక్షలు చేసిన అనంతరం వారికి అవసరమైన కంటి అద్దాలను అందించడం జరుగుతోందని పేర్కొన్నారు ప్రజలెవరు కంటి సమస్యల తో బాధపడవద్దనే లక్ష్యం తో కంటి పరీక్షలు నిర్వహించి అద్దాలతో పాటుగా మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు వేలాది కుటుంబాలకు అండగా మారిన బృహత్తర పథకం కంటి వెలుగు అన్నారు ముఖ్యమంత్రి కేసీఆర్ గారి ముందు చూపుతో పేద కుటుంబాలకు భరోసా కలుగుతుందని స్పష్టం చేశారు ఈ కంటి వెలుగు ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# మధిర నియోజకవర్గ పరిధిలోని రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై దిశ సమావేశంలో చర్చించిన జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్



గురువారం నాడు ఖమ్మం లోని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గారి అధ్యక్షతన జరిగిన దిశ కమిటీ సమావేశంలో పాల్గొన్న జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ మధిర నియోజకవర్గంలో ఖమ్మం నుండి ఎర్రుపాలెం వరుకు ఉన్న రైల్వే పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు అందులో భాగంగా రైల్వే గేట్ ల వద్ద నిర్మిస్తున్న అర్ యూ బీ ల నిర్మాణాల పనులు మరియు అప్రోచ్ రోడ్ల నిర్మాణం తో పాటుగా ముఖ్యంగా మధిర పట్టణ కేంద్రంలో అవసరమైన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం గురించి ఆయన ప్రత్యేకంగా చర్చించారు ప్రస్తుతం ఉన్న అండర్ బ్రిడ్జి శిథిలావస్థకు చేరి కూలిపోయే ప్రమాదంలో ఉందని ద్విచక్ర వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవ్వడం జరుగుతోందని అలానే వర్షకాల సమయంలో పూర్తి స్థాయిలో రాకపోకలు నిలిచిపోతున్నాయని దిశ కమిటీ సమావేశం లో ఎంపీ నామ నాగేశ్వరరావు గారి ద్వారా రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్లారు అందుకు స్పందించిన రైల్వే అధికారులు అతి త్వరలోనే మధిర పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

# హాట్ హాట్ గా దిశ సమావేశం

**ప్రజాభిప్రాయం మేరకే మిర్యాలగూడ రైలు మార్గం**

**ఎంతో శ్రమించి అలైన్మెంట్ మార్పించా..**

**మళ్ళీ క్షేత్ర స్థాయిలో సర్వే**

**జాతీయ రహదారులపై సమీక్ష**

**మండల కేంద్రాల్లో 4 లైన్లుగా రోడ్లు వెడల్పు చేయాలి**

**దిశ సమీక్షా సమావేశంలో దిశ కమిటీ చైర్మన్, లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు**



ఖమ్మం బ్యూరో, మే 25 , కెరటం న్యూస్

ఖమ్మం జిల్లా ప్రజలకు ఎటువంటి కష్టం ...నష్టం లేకుండా సమూల మార్పులతో పాపటపల్లి – మిర్యాలగూడెం నూతన రైలు మార్గాన్ని అందరికీ ఆమోదయోగ్యమైన రీతిలో నిర్మించాలని దిశ కమిటీ చైర్మన్ అయిన బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నాయకులు, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు రైల్వే ఉన్నతాధికారులను కోరారు. జిల్లా అభివృద్ధి, సమన్వయం, పర్యవేక్షణ ( దిశ )కమిటీ సమావేశం గురువారం ఎంపీ నామ నాగేశ్వరరావు అధ్యక్షతన వివిపాలెంలోని నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ నామ మాట్లాడుతూ తొలుత ప్రతిపాదించిన మిర్యాలగూడెం నూతన రైలు మార్గం అలైన్మెంట్ వల్ల తన పార్లమెంట్ పరిధిలోని ఖమ్మం రూరల్, ముదిగొండ, నేలకొండపల్లి తదితర మండలాల్లోని 12 గ్రామ పంచాయతీలకు చెందిన సామాన్య ,సాధారణ గ్రామ ప్రజలు, సన్న, చిన్నకారు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని అన్నారు. ఈ విషయమై 12 గ్రామాలకు చెందిన నాయకులు తనను కలసి, సమస్యను వివరించి, గ్రామ పంచాయతీ తీర్మానాలు అందజేయగా తాను కేంద్ర రైల్వే మంత్రికి, రైల్వే బోర్డు చైర్మన్ , మేనేజర్ కు ప్రత్యేకించి లేఖలు రాయడంతో పాటు రైల్వే మంత్రితో స్వయంగా మాట్లాడిన ఫలితంగా తొలుత ప్రతిపాదించిన అలైన్మెంట్ ను మార్చేందుకు అంగీకరించడం జరిగిందని తెలిపారు. మళ్ళీ సర్వే చేసి, వేరే ప్రదేశాల మీదుగా రైలు మార్గాన్ని ప్రతిపాదించారని, అయితే మళ్ళీ సర్వే చేసి, సామాన్య ప్రజలు, రైతులకు ఇబ్బంది లేకుండా కొత్త రైలు మార్గాన్ని నిర్మించాలని రైల్వే మంత్రిని కోరినట్లు నామ వివరించారు. వీలుంటే ఖమ్మం జిల్లాతో సంబంధం లేకుండా రైలు మార్గాన్ని నిర్మించే యోచన చేయాలని అన్నారు. పాత అలైన్మెంట్ మార్పు కోసం ఎంతో శ్రమించగా ఫలితం దక్కిందన్నారు. మళ్ళీ సర్వే చేసి, ప్రజలకు ఆమోదయోగ్యమైన రీతిలో రైలు మార్గం ఉండేలా చర్యలు తీసుకోవాలని దిశ సమావేశానికి వచ్చిన రైల్వే ఉన్నతాధికారి రామారావును కోరగా, ఆయన సానుకూలంగా స్పందించి, మళ్ళీ సర్వే చేసి, ప్రజలకు అనుకూలమైన రీతిలోనే అలైన్ మెంట్ ఉండేలా చూస్తామని హామి ఇచ్చారు. వాస్తవాలను పరిగణలోకి తీసుకుని, ప్రజాప్రాయం మేరకు ముందుకెళ్ళాలని నామ అన్నారు. రైల్వే అధికారులు దిశ కమిటీ సమావేశాలకు రాకపోతే ఎలా అని ప్రశ్నించారు, రైల్వేలో ప్రోటోకాల్ ను సక్రమంగా పాటించడం లేదని, పనుల ప్రారంభం, ఇతర అంశాల గురించి సమాచారం ఉండడం లేదన్నారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు సరైన చర్యలు తీసుకుని,దిశ కమిటీ సమావేశాలకు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. ధ్వంసలాపురం, సారధినగర్ ఆర్యూబీలీలు ఎంత వరకు వచ్చాయని నామ ప్రశ్నించారు. ఖమ్మంలోని సారధీనగర్ వద్ద నిర్మించిన ఆర్ యూబీ ఎంతో కాలంగా పెండింగ్ లో ఉందని, ఈ సమస్యను త్వరితగతిన పరిష్కరించి, ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. తాను పలు చోట్ల ప్రతిపాదించిన అండర్ పాసులు, బ్రిడ్జీల సంగతేమైందని రైల్వే అధికారులను నిలదీశారు. రైల్వే క్రాసింగులు ఎంత వరకు వచ్చాయని అన్నారు. వచ్చే సమావేశం కల్లా సంబంధిత ఉ న్నతాధికారులు పూర్తి నివేదికలతో రావాలని అన్నారు. జాతీయ రహదారులపై కూడ ఈ సందర్భంగా హాట్ హాట్ గా చర్చ నడిచింది. ఈ విషయమై ఎంపీ నామ నాగేశ్వరరావు జిల్లాలో నిర్మాణంలో ఉన్న జాతీయ రహదారుల పురోగతి, ప్రగతిపై జాతీయ రహదారుల సంస్థ అధికారులను ప్రశ్నించారు. చాలా చోట్ల నిర్మాణాలు నత్తనడకన నడుస్తున్నాయని, పంపిన ప్రతిపాదనలు ఏమయ్యాయని, ఎన్ని మంజూరయ్యాయి? ఎన్ని పెండింగ్ ఉన్నాయి? వాటి పురోగతి ఏమిటీ అధికారులను ప్రశ్నించారు. జాతీయ రహదారులు వెళ్లే మార్గాల్లోని మండల కేంద్రాల్లో నాలుగు లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు బ్లాక్ స్పాట్స్ను గుర్తించి, రక్షణ చర్యలు తీసుకోవాలని గతంలో ప్రతిపాదించడం జరిగిందని, తాను పంపిన ప్రతిపాదనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని నామ అధికారులను కోరారు. కొణిజర్ల, వైరా, తల్లాడ, సత్తుపల్లి, తదితర మండల కేంద్రాల్లో నాలుగు లైన్ల రోడ్లు, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, ఈ మేరకు కేంద్ర మంత్రులకు, ఉన్నతాధికారులకు ప్రతిపాదించగా, మంజూరుకు సానుకూలంగా స్పందించారని అన్నారు. అంతేకాకుండా కొత్తగా జిల్లాలో కొత్త రహదారుల కోసం రూ.2114 కోట్లతో ప్రతిపాదించడం జరిగిందన్నారు. ఖమ్మం కురవి జాతీయ రహదారి (ఎన్హెచ్ 3652) అభివృద్ధికి ప్రత్యేక చొరవ వల రూ. 124.80 కోట్లు మంంజూ రయ్యాయని చెప్పారు. ఈ మార్గంలో మండల కేంద్రాలు వంటి పలు చోట్ల నాలుగు లైన్లుగా రోడ్డు వెడల్పు చేయడం, సెంట్రల్ లైటింగ్ కు నిధులు మంజూరయ్యాయని చెప్పారు. పెద్దతండా జంక్షన్ నుంచి పల్లెగూడెం ఉన్న రోడ్డును నాలుగులైన్లుగా విస్తరించడంతో పాటు డివైడర్స్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటుకు కేంద్రం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. పల్లెగూడెం నుంచి ఎం. వెంకటాయపాలెం వరకు ఉన్న రోడ్డు విస్తరణకు, భద్రతా చర్యలకు అనుమతి మంజూరైందన్నారు. వెంకటగిరి క్రాస్ రోడ్డు నుంచి కోదాడ రోడ్డు వరకు, ఏదులాపురం జంక్షన్ నుంచి పెద్దతంగా జంక్షన్ వరకు ఉన్న రోడ్డును నాలుగు లైన్లుగా అభివృద్ధి చేసేందుకు నిధులు మంజూరయ్యాయని నామ పేర్కొన్నారు. అంతేకాకుండా కల్లూరు, వేంసూరు మార్గంలో ఎగ్జిట్స్, ఎంట్రీల కోసం అనుమతి తీసుకురావడం జరిగిందని నామ గుర్తు చేశారు. జిల్లాలో జాతీయ రహదారులు, రైల్వేలు, ఇతర సమస్యలపై ఎప్పటికప్పుడు కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్ళి, సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు నామ వెల్లడించారు. విద్యుత్ శాఖ పనితీరు గురించి సమీక్షిస్తూ దేశంలోనే కాదు ప్రపంచంలోనే రైతులకు 24 గంటల పాటు ఉచిత విద్యుత్ అందిస్తున్న రాష్ట్రం కేవలం తెలంగాణా మాత్రమేనని అన్నారు. మన నాయకుడు కేసీఆర్ మెరుగైన ఆలోచన విధానం వల్లనే ఇది సాధ్యమైందన్నారు. విద్యుత్ శాఖకు సంబంధించి పలువురు ప్రజాప్రతినిధులు, దిశ సభ్యులు లేవనెత్తిన స్థానిక సమస్యలపై క్షేత్ర స్థాయిలో విచారించి, చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ఉచిత విద్యుత్, నాణ్యమైన రీతిలో నిరంతర విద్యుత్ను సరఫరా చేస్తూ దేశానికే దిక్సూచిగా మారామని అన్నారు. ఇరిగేషన్ విషయంలో కూడా తెలంగాణ అన్నింటా టాప్ గా ఉందన్నారు. మన నాయకుడు కేసీఆర్ అవిరళ కృషి,మెరుగైన ఇరిగేషన్ విధానాల వల్ల నేడు 2 కోట్ల ఎకరాల్లో పంటల సాగుకు చేరుకుని, దేశానికే అన్నపూర్ణగా తెలంగాణ అయిందన్నారు. పలువురు ఎస్ఆర్ఎస్పి కాలువల సమస్యపై లేవనెత్తిన ప్రశ్నలపై స్పందిస్తూ సంబంధిత ఉన్నతాధికారులు తక్షణమే క్షేత్రస్థాయికి వెళ్ళి,వాస్తవాలు విచారించి, ఒకటి రెండు రోజుల్లో తనకు నివేదించాలని కోరారు. తిరుమలాయపాలెం ప్రజాప్రతినిధి లేవనెత్తిన సమస్యపై కూడా విచారించి, చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను కోరారు. పరిశ్రమలు గురించి మాట్లాడుతూ యువ నాయకుడు కేటీఆర్ అవిరళ శ్రమ వల్ల నేడు హైదరాబాద్ కు బడా పరిశ్రమలు వచ్చాయని, వస్తున్నాయని అన్నారు. పారిశ్రామికంగా నేడు తెలంగాణ ఎంతో అభివృద్ధిని సాధించిందన్నారు. కేటీఆర్ లండన్, అమెరికా వంటి దేశాలకు వెళ్ళి చేసిన చర్చల ఫలితంగా హైదరాబాద్ కు భారీ పరిశ్రమలు వచ్చాయన్నారు. తెలంగాణ పారిశ్రామిక పాలసీ దేశానికే ఆదర్శంగా ఉందన్నారు. ఈ విషయంలో నెంబర్ వన్ పొజిషన్లో ఉన్న తెలంగాణకు భారీ ఎత్తున పరిశ్రమలు తరలివస్తున్నాయని, ఫలితంగా లక్షలాది మందికి ఉపాధి అవకాశాలు ఏర్పడుతున్నాయని నామ తెలిపారు. చిన్న చిన్న సమస్యలను అధిగమించి, పారిశ్రామికాభివృద్ధికి ప్రతి ఒక్కరం కృషి చేసి,ప్రభుత్వానికి అండగా ఉండాలని నామ కోరారు. అతి త్వరలో ఖమ్మంలో సిఐఐఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.





వైద్య, ఆరోగ్య శాఖపై సమీక్షిస్తూ దేశంలోనే బ్రహ్మాండమైన వైద్య పాలసీని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కేంద్రం సహకరించపోయిన రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో మెడికల్ కళాశాలలు, ఆస్పత్రులు, కంటి వెలుగు కార్యక్రమాన్ని దేశానికి ఆదర్శంగా అమలు చేస్తున్నామన్నారు. తెలంగాణాను చూసి, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు తమ తమ రాష్ట్రాల్లో కంటి వెలుగు అమలుకు చర్యలు తీసుకుంటున్నారని అన్నారు. కేరళ ముఖ్యమంత్రి కూడా మన వద్ద వివరాలు తీసుకుని వెళ్ళారని నామ గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఎంపి నామ పిఎంజిఎస్, ఎంజిఎన్ఆర్జిఎస్, ఇరిగేషన్, మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం, హరితహారం, ముఖ్యమంత్రి గిరి వికాస పథకం, పిఎంకెఎస్, ఆసరా ఫించనుల పథకం, మహిళా పథకాలు, తదితర కేంద్ర పథకాల అమలు తీరు తెన్నులపై సమీక్షించి, అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పాలేరు, వైరా ఎమ్మెల్యేలు కందాల ఉపేందర్రెడ్డి, రాములు నాయక్, జిల్లా పరిషత్ ఛైర్మన్ లింగాల కమలరాజు, రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు, సబ్ కలెక్టర్ మధుసూదన్, సబ్ కలెక్టర్ ( పరిపాలన ) స్నేహలత, ట్రైనీ కలెక్టర్ మాన్ సింగ్, పలు మండలాల ఎంపిపిలు, నామినేటెడ్ సభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



